**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.07.2018.**

# దారి దోపిడీకి పాల్పడిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం. 488/2017 సెక్షన్ 394 ఐ.పి.సి**కేసులో నిందితుడైన విజయవాడ, భవానీపురం, శివాలయం వీధికి చెందిన అలవాల నవీన్ రెడ్డి(21)కు ఈ రోజు అనగా ది.30.07.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు సంత్సరం పాటు సాధారణ జైలు శిక్ష మరియు రూ.500/- జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...కృష్ణాజిల్లా, వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన పిల్లలమర్రి శంకర రావు(29) ఎస్.ఎస్.టి ట్రాన్స్‌పోర్టునందు లారీ డ్రైవర్‌గా పని చేస్తుండగా ది.20.08.2017వ తేది కె.సి.పి కంపినీకి చెందిన సిమెంట్ లారీ ఎపి16టివై8643 నెంబరుగల లారీలో లోడు వేసుకుని భీమవరంలో అన్‌లోడు చేయుటకు జగ్గయపేట నుండి లారీతో రాత్రి 09.00 గంటల సమయంలో బయలుదేరగా రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో విజయవాడ, గొల్లపూడి, మైలురాయి సెంటర్ వద్ద ఎట్కిన్‌సన్ స్కూలు సమీపంలో శంకర రావు తన లారీని రోడ్డు మార్జిన్‌లో లారీని ఆపి నిద్రపోగా, అర్ధరాత్రి సుమారు 02.15 గంటల సమయంలో పైనిందితుడు మరియు మరో ముగ్గురు కలసి లారీలోపలికి వెళ్ళి శంకర రావును ఇష్టం వచ్చినట్లు చేతులతో కొట్టి చాకు చూపించి బెదిరించి లారీలో ఉన్న నగదు రూ.4,500/- దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ శ్రీనివాసరావు గారు కేసు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ.ప్రసాద్ కుమార్ గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులలో (ఎ-3) నిందితుడైన విజయవాడ, భవానీపురం, శివాలయం వీధికి చెందిన అలవాల నవీన్ రెడ్డి(21) నేరం ఒప్పుకున్నందున ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.30.07.2018న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.500/- జరిమాన విధించడం జరిగింది.

---xx---